జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 13-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 218 పేజీలు: 4 వెల : రూ.7

## భక్తులందరికీ..
# ఆదిత్యుని దర్శనం

- రథసప్తమికి రెండు లక్షలు మంది వచ్చే అవకాశం
- ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా చూడండి
- డోనర్ పాస్ కలిగిన వారికి ఈనెల 20 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యే శంకర్, అధికారులతో కలిసి ఆలయ పరిసరాల సందర్శన

**శ్రీకాకుళం, జనవరి 12 (వార్త):** ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది.. ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం ఉంది.. ప్రతి భక్తుడికీ ఆదిత్యుని దర్శనభాగ్యం కలుగచేయాలి.. అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లా అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 4 నుంచి అరసవల్లిలో నిర్వహించనున్న ... మిగతా 6లో



## సంస్కృతి, సంప్రదాయాల సమ్మిళితమే
# సంక్రాంతి

- నేడు భోగి పండుగ
- గ్రామాల్లో మొదలైన సందడి
- సొంతూళ్లకు చేరుకుంటున్న ప్రజలు
- కిటకిటలాడిన పల్లెలు
- రద్దీగా మారిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్‌మాల్స్, మార్కెట్లు



3లో

## బ్లాక్ టికెట్లు అమ్ముకునే రోజా.. చంద్రబాబును విమర్శించడమా?

- ప్రజల ప్రాణాలు పోతే.. సంక్రాంతి సంబరాలా?
- వైసీపీ నేతలపై ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ధ్వజం



6లో



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అయోధ్య బాల రాముని ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం



**ఇచ్చాపురం, జనవరి 12 (వార్త):** అయోధ్య బాల రాముని ఆలయ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చాపురం, ఇన్నేసుపేట, టి. బరంపురం, ధర్మపురం, మండపల్లి గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించారు. ప్రసాద వితరణ, భజన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఇచ్చాపురం కన్యాకాపరమేశ్వరి ఆలయంలో, దక్షిణ కాళీ మాత ఆలయం డబ్బీరు వీధి లో విశ్వాహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.









## సంస్కృతి, సంప్రదాయాల సమ్మిళితమే

# సంక్రాంతి



*** నేడు భోగి పండుగ * గ్రామాల్లో మొదలైన సందడి * సొంతూళ్లకు చేరుకుంటున్న ప్రజలు**
*** కిటకిటలాడిన పల్లెలు * రద్దీగా మారిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్‌మాల్స్, మార్కెట్లు**

**మందస, జనవరి 12(వార్త):** నయనానందకరమైన రంగు, రంగుల రంగవల్లులు... వేకువజామునే వీనుల విందుగా వినిపించే హరిదాసుల సంకీర్తలు... జంగమదేవరల సిద్ధేశాల ఘంటారావము... డూడూ బసవన్నల శోభాయాన అలంకారము... చలికాచుకోవడానికా అన్నట్టు భోగిమంటలు.. కొత్త అల్లుళ్లు, బంధువులతో కళకళలాడే గ్రామీణ ప్రాంతాలు. నూతన వస్త్రాలతో అలరించే చిన్నారులు. లంగా, ఓణి, పరికిణీలతో సందడి చేసే పడతులు.. ఇదీ తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి. ఏడాదిలో ఒక్కసారి తెలుగువారు జరుపుకొనే అతిపెద్ద పండగ సంక్రాంతి. అచ్చతెలుగుదనం ఉట్టిపడే విధంగా ఈ పండుగ జరుగనుంది. అమెరికాలో ఉన్నా, ఆస్ట్రేలియాలో ఉన్నా, బ్రిటన్లో ఉన్నా, ఆంధ్రాలో ఉన్నా తెలుగు ప్రజలు తప్పకుండా చేసుకునే పండగే సంక్రాంతికి ఎంతో విశిష్టత ఉంది. పురాణాల నుంచి నేటి ఆధునిక యుగం వరకు సంక్రాంతి భారతీయులకు ఈ పండగ ఎంతో ప్రాధాన్యత కల్పిస్తుంది. భారతీయులు సంక్రాంతి పండగ జరుపుకొంటుండగా, ఎక్కువగా తెలుగు ప్రజలే ఈ పండగను ఎంతో సంప్రదాయంగా జరుపుతారు. ఆంధ్రులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం, ఆదాయ వనరు. ఖరీఫ్ లో వరిపంటనే ఎక్కువగా ఆశ్రయిస్తారు. పంట సరిగ్గా జనవరి నెలకు నూర్పునకు వస్తుంది. సంక్రాంతి కూడా జనవరిలోనే వస్తుండగా, రైతులు ఈ పండగకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. కళ్లాల్లో ధాన్యలక్ష్మి పూజలు చేసిన తరువాత కళ్లాల నుంచి ధాన్యం ఇళ్లకు తీసుకువస్తారు. సంక్రాంతి పండగకు ధాన్యం అమ్మి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. పురాణాల్లో కూడా ఈ పండగకు ఎంతో విశిష్టత ఉంది. రామాయణంలో రావణుని దుష్ట పరిపాలన నుంచి శ్రీరాములు విముక్తి చేసి, రావణుని సంహరిస్తాడు. రావణుని దహనం చేసే రోజునే భోగిమంట వేస్తారని గ్రామీణుల నమ్మకం. భోగిమంటలో పాత వస్తువులు పడవేసి, శని వదిలిందన్న అనుభూతి వారు పొందుతారు. వాస్తవానికి సంక్రాంతికి నెల రోజు ముందుగానే నెలగంటు పెడతారు. ఆలయం వద్ద గుమ్మడికాయను పూజారులు కత్తితో గంటు పెడతారే అక్కడి నుంచే పండగ రోజులు ప్రారంభమవుతాయని, అప్పటి నుంచి ధనుర్మాసం ప్రారంభమైందని, మహిళలు ప్రతీరోజూ ఇంటి ముందు రంగవల్లులతో పాటు ధనుస్సుల ముగ్గులను కూడా వేస్తారు. చనిపోయే పెద్దల ఆత్మల సంతృప్తి చేయడానికి బిక్షాటనకు వచ్చే జంగమ దేవరలతో పొగిడిస్తారు. వేకువజామున హరిదాసులు సామరాగం, మోహనరాగంలో ఆలపించే సంకీర్తలను వీనుల విందుగా వినిపిస్తాయి. ఉదయాన్నే గంగిరెద్దుల వారు డూడూ బసవన్నతో విన్యాసాలు చేయిస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు పండగ పేరుతో ఇళ్లకు చేరుకుని సంక్రాంతిని ఆనందంగా జరుపుకొంటారు. పేదవారైనా, మధ్యతరగతి వారైనా, భూస్వాములైనా, ధనవంతులైనా పండగను తమదైన శైలిలో జరుపుతారు. తరతరాలుగా ఇదే ఆచారం కొనసాగుతోంది. చనిపోయిన పెద్దలను సంక్రాంతి రోజున స్మరించుకుంటూ, ముందుగా నూతన వస్త్రాలను వారికే అందాలని సమర్పిస్తారు. తెలుగువారి సంప్రదాయ వంటకాలు ఈ రోజుల్లోనే ఎక్కువగా వండుకుంటారు. బూరెలు, అరిసెలు, కుడుములు, గారెలతో పాటు మాంసాహారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో గొబ్బెమ్మ సంస్కృతి కొనసాగుతోంది.



### సంక్రాంతికి మారుతున్న సంస్కృతి

నేటి ఆధునిక యుగంలో సంక్రాంతి పండగకు అర్థం మారిపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కట్టుబాట్లు, సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తున్నారు. పండగ రోజులంటే పేకాట, మద్యం సేవించడం, మాంసాహారం తినడమేనన్న అభిప్రాయానికి ప్రజలు రావడం నిజంగా దురదృష్టపరిణామం. పండగ పేరుతో ఒకరినొకరు విందుకు ఆహ్వానించడం.. నూతన వస్త్రాలు బహూకరించుకోవడం జరిగేది. నేడా ఆనవాయితీ కనుమరుగైపోతోంది. మారుతున్న కాలంలో సంక్రాంతి పండగకు ఉన్న ప్రాధాన్యత తగ్గుతుందనే చెప్పాలి.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పేదలకు వస్త్రాలు పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, జనవరి 12 (వార్త):** స్థానిక గైనాడి వీధిలో ఉన్న పట్టుశాలి కళ్యాణమండపంలో సంక్రాంతి సందర్భంగా శ్రీకాకుళం పట్టణ పట్టుశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఆర్ వంశధార ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ అరవల రవీంద్రబాబు, పట్టణ పట్టుశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుకు చంద్రశేఖర్, కార్యదర్శి మేకల రామకృష్ణ, సంఘ పెద్దలు అల్లంశెట్టి మహేశ్వరరావు, పాలికెట్టి మల్లిబాబు, కొల్లంశెట్టి మోహనరావు, మందుల మోహనరావు, రాజాహంతుల కృష్ణమోహన్ గుంటుకు రాంబాబు, అనీల్, రమేష్, ఈశ్వరరావు, సంతోష్ కుమార్, ఏసుబాబు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో..
# సిక్కోలు ప్రగతికి నడుం బిగించాలి

### * కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు




**శ్రీకాకుళం టౌన్, జనవరి 12 (వార్త):** స్వయం పాలన, స్వయం సంవృద్ధి, స్వయం పాలనే దేశానికి దిక్సూచిగా నిలవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. తన ప్రసంగాలతో మహోన్నత భారత్ సాధనే లక్ష్యంగా యువతను చైతన్యవంతం చేసిన స్వామి వివేకానంద స్ఫూర్తితో.. సిక్కోలు ప్రగతికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని సూర్య మహల్ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో, రూరల్ మండలం లోని సింగుపురం పంచాయతీ ఆదర్శ స్వచ్ఛంద సేవా సంస్థ, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో, అంబేడ్కర్ ఆడిటోరియంలో బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిధిలో తల్లిదండ్రులు, కుటుంబ ఆదరణ లేని దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు, స్టడీ మెటీరియల్ ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు లతో కలిసి పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

### యువ శక్తిని మేల్కొలుపుదాం

ప్రపంచంలో ఏ దేశానికీ లేని యువ శక్తి భారత దేశానికి మాత్రమే ఉందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. దీనిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 2047 భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల నాటికి ప్రపంచంలో 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచ శక్తిగా నిలపాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ఆధునిక సాంకేతికత సాయంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో యువత ప్రాధాన్యతను నొక్కి చెబుతూ.. వివేకానంద స్ఫూర్తిమంతమైన మాటలు, సంకల్పంతో సిక్కోలు ప్రగతిలో భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మెండ దాసునాయుడు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ ఉజ్వల్, ఐసీడీఎస్ పీడీ శాంతి శ్రీ, వైసీబీ వ్యవస్థాపకులు ఎం.ప్రసాదరావు, నాయకులు జామి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## స్వామి వివేకానందకు నివాళి

**సోంపేట, జనవరి 12 (వార్త):** జంకిభద్ర గ్రామంలో వివేకానంద స్వామి విగ్రహానికి సోంపేట ఎంపిపి డాక్టర్ దాస్ వివేకానంద విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తామడ పద్మావతి శేఖర్, కంచిలి ఎంఇఓ సప్పటి శివరాం ప్రసాద్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, పడాల నరేష్, పొందూరు రవి మాస్టారు, బత్తుల శంకరరావు, తెలుకుల నారాయణ, జినగ లీలాధర్, బత్తుల షణ్ముఖ రావు, విశ్వేశ్వరరావు, పురుషోత్తం, పుచ్చల కృష్ణ, తెలుకుల శ్రీను,నల్ల శేఖర్, బత్తుల శంకరరావు, వివేకానంద యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నవశకానికి యువశక్తే నాంది
### డీఎస్పీ వివేకానంద

**శ్రీకాకుళం టౌన్, జనవరి12 (వార్త):** యువతే నవసమాజ నిర్మాతలని, దేశ భవిష్యత్తు యువతపైన ఆధారపడి ఉందని శ్రీకాకుళం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సిహెచ్ వివేకానంద అన్నారు. ఆదివారం వివేకానందుని 162వ జయంతి వేడుకలు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎస్పీ పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత ఆలోచనలు, నడవడికతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. అవినీతి రహిత సమాజ స్థాపన యువత చేతుల్లోనే ఉందన్నారు. ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు తత్వవేత్త స్వామి వివేకనందని కొనియాడారు. 1893లో అమెరికా దేశం చికాగోలోని ప్రపంచ మత పెద్దల సదస్సులో ఆయన ప్రసంగం ద్వారా ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చారిత్రాత్మక సందేశం ఇచ్చారన్నారు. స్వామి వివేకానంద గొప్ప మానవతావాదిగా హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివేకనందున ఆలోచనలు బోధనలు దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో తీసుకు వెళ్తున్నారన్నారు. స్వామి వివేకానందుని బోధనలు చదివితే ఆత్మవిశ్వాసం ఆత్మ గౌరవం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొంక్యాన మురళీధర్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు జి.లక్ష్మి, శాసపు జోగినాయుడు, బివి రవిశంకర్, బి.దేవి ప్రసాద్, డాక్టర్ జి.నారాయణరావు, వి జగన్నాథ నాయుడు, సింహాద్రి వేణుగోపాల్, బొడ్డేపల్లి ప్రసాదరావు, ఎస్.సంజీవరావు, ఐకె రావు, గోలీ ఉమామహేశ్వరరావు, ఎం. మల్లిబాబు, యండ మోహన్, తౌడు, నందిగామ కామేశ్వరరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి. ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, పీజీ గుప్త తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు జి.ఇందిరా ప్రసాద్ నెలకొల్పిన వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేద ఆదివాసి గిరిజనులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. విగ్రహదాత గేదెల ఇందిరాప్రసాద్ దంపతులను, కర్ర సాము కోచ్ బలగ హర్షవర్ధన్‌ను సన్మానించారు.

### స్వామి వివేకానందను
## యువత ఆదర్శంగా తీసుకోవాలి

**మెళియాపుట్టి జనవరి 12 (వార్త):** స్వామి వివేకనందను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందని పాతపట్నం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. మెళియాపుట్టి మండలం, నడసంద్ర గ్రామంలో వివేకానంద జయంతోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ ఉక్కు కండరాలు, దృడ సంకల్పం ఉన్న 100 మంది యువతను ఇస్తే దేశానికి స్వతంత్రాన్ని తీసుకొస్తానని చెప్పిన వివేకనంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశభివృద్ధికి ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ మజ్జి, వనజంగి రమేష, పిట్ట హరి, సమరత సేవా సంస్థ కార్యదర్శి బలగాపు గోవిందు, సలాన అప్పలనాయుడు, సలాన రాఘవరావు, సలాన గిరిధర్, సలాన హరిశ్చంద్ర, ఆర్ఎస్ఎస్ వీహెచ్‌పీ, భజరంగదల్ కార్యకర్తలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



# వికసిత భారత్.. వివేకానందుని స్ఫూర్తి

భారతదేశ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తితో వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వామి వివేకానంద ఆశయాన్ని యువతకు అనుసంధానించడం ద్వారా వికసిత భారత్ సాధ్యమవుతుందన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతోత్సవం సందర్భంగా యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం, నెహ్రూ యువ కేంద్రం, సెట్ శ్రీ సంయుక్తంగా స్థానిక అంబేద్కర్ కళావేదిక ఆడిటోరియంలో జాతీయ యువజన ఉత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న అపారమైన శక్తి సంపదలని మేల్కొల్పేందుకు ఎన్ని సంవత్సరాలు అయినా స్వామి వివేకానంద మాటలు ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. భారతదేశం యువశక్తితో నిండి ఉందని అయితే దేశ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వామి వివేకానంద స్ఫూర్తిని అందిపుచ్చుకొని భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచంలో చాటి చెప్పేందుకు కృషి చేస్తున్నారన్నారు. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్, వికసిత సిక్కోలు లక్ష్యంగా యువత ముందుకు సాగాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి కల్పించేందుకు తమ ప్రయత్నం చిత్త శుద్ధితో చేస్తామన్నారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండుశంకర్, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ యువతను అభివృద్ధి పదాన తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తి ఎన్నటికీ సజీవంగా ఉంటుందని చెప్పారు. గ్రామస్థాయి నుండి యువజన సంఘాలు బలోపేతం చేస్తూ వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం ద్వారా వికసితభారత లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఎన్ వై కే డిప్యూటీ డైరెక్టర్ కె. ఉజ్వల్, ఐసిడిఎస్ పిడి శాంతి శ్రీ, రిటైర్డ్ సీఈఓ సురంగి మోహనరావు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి .జగన్ మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం జనహితం కోరుతూ యువత మహిళల సాధికారత కోసం విశేష కృషి చేస్తుందన్నారు. దేశ ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో బెజ్జిపురం యూత్ క్లబ్ చేస్తున్న సేవలు కొనియాడడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంతటి మహత్తరమైన సేవలు అందిస్తున్న యూత్ క్లబ్ డైరెక్టర్ ప్రసాదరావును పద్మశ్రీ అవార్డుకు నామినేట్ చేయాలని సభలో ప్రజాప్రతినిధులకు కోరారు. యూత్ క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతి ఏడాది మాదిరిగానే యువజన ఉత్సవాన్ని నిర్వహిస్తూ అనాధ పిల్లలు, హెచ్ఐవి బాదిత కుటుంబాల చిన్నారులకు 1600 మందికి నిత్యావసరాలు దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. సమాజంలో మంచి పని చేస్తే దాతలు ఎప్పుడూ సహకరిస్తారని అందుకు నిదర్శనం ఈ కార్యక్రమం అన్నారు. అనంతరం బాలవికాస్ తోపాటు పలు కార్యక్రమాల్లో విజేతలైన చిన్నారులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అలాగే పేదలు మహిళలు చిన్నారులకు నిత్యవసరాలు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా నృత్య దర్శకురాలు నీరజ సుబ్రమణ్యం బృందం ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యేలు ఈశ్వరరావు గొండు శంకర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసి దాతలను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహక యూత్ క్లబ్ బృందం అప్పారావు, జి. అప్పలనాయుడు ,పి. నాగేశ్వరరావు ,జి లక్ష్మణరావు వి వెంకట నాయుడు, వి శ్రీనివాసరావు ఐ సన్యాసినాయుడు తోపాటు దాతలు డాక్టర్ పి. శ్రీనివాసరావు, కే బలరాం బాబూలాల్ మార్వాడి, ఎన్ వి కే బృందం సత్యనారాయణ తోపాటు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొనా

### వివేకానందుడు
## ప్రపంచానికే ఆదర్శం



**పలాస, జనవరి 12(వార్త):** వివేకానందుడు ప్రపంచానికే ఆదర్శమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానందుని జయంతి సందర్భంగా పలాస లో ఆదివారం వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను స్మరించుకుందామన్నారు. యువ శక్తి ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన నమ్మారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ పి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్, టీడీపి నాయకులు లొడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, గురిటీ సూర్యనారాయణ, సప్ప నవీన్, సాస్సుమాన చంద్రమౌళి, చంద్రశేఖర్ త్యాడి, ఎం నరేంద్ర, పైల చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద తెలగ కుటుంబాలకు రేషన్ పంపిణీ



**పలాస, జనవరి 12 (వార్త):** పలాస కాశీబుగ్గలో నివసిస్తున్న పేద తెలగ కుటుంబాలకు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు రూపసుందర్, వాసు లోకు, ప్రతాప్, మన్మధరావు, భాస్కరరావు, జీవి మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి కి ముందు పలాస కాశీబుగ్గలో ఉన్న పేద తెలగ కుటుంబాలకు దుస్తులు, బియ్యం, రేషన్ సరుకులు, నగదు అందజేస్తున్నామన్నారు. సంఘం బలోపేతం చేయడానికి, అందరిని ఒకే వేదిక వద్దకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రసాద్, గోవింద్, మూర్తి, చిరంజీవి, కామేష్, బాబ్జి, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



## సిక్కోలు డ్వాక్రా బజార్లో మందస ఉత్పత్తులకు ప్రశంసలు

**మందస, జనవరి 12(వార్త):** సిక్కోలు డ్వాక్రా బజార్లో మందస మండలంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు అధికారులు, కొనుగోలుదారుల ప్రశంసలు అందుకున్నాయి. మందస పాలకోవా, చిన్నబరంపురం కొయ్యబొమ్మలను జిల్లావ్యాప్తంగా అందరూ అభినందించారు. గ్రామీణ మహిళలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకై ఏర్పాటు చేసిన సిక్కోలు బజారులో ఈ ఉత్పత్తులను ప్రదర్శించారు. స్టాల్స్ ను ఏర్పాటు చేసి చక్కగా నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలతో మంచి ప్రదర్శనలు చేయించి విజయవంతం చేసిన వారందరికీ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పదక సంచాలకుడు పి.కిరణ్ కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. చిట్టచివరి గిరిజన ప్రాంతమైన మందస మహిళలు తయారు చేసి ప్రదర్శించిన హస్తకళలు, గ్రామీణ కుటుంబ పనిముట్లు, కొయ్య బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం మన సిక్కోలు డ్వాక్రా బజార్లో మంచిగా కొనుగోలు జరిగినందున మందస వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావుకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మరియు అందరు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ.లు, మండల సమాఖ్య అకౌంటెంట్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు తో పాటు ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ నూక సన్యాసి రావు, సరుబుజ్జిలి ఏ.పి.ఎం. గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## అంపోలులో స్వామి వివేకానంద జయంతి

**శ్రీకాకుళం టౌన్, జనవరి 12 (వార్త):** అఖిలభారతియ విద్యార్థి పరిషత్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను అంపోలు ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నేతలు బోర గోపి, జయప్రకాష్, టింకిల్, రాజ్ వెంకట్, కళ్యాణ్, సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చినప్పుడే ఉన్నత శిఖరాలు

**పలాస, జనవరి 12 (వార్త):** ఏ క్రీడాకారుకైన జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వక్తలు అన్నారు. పలాస మైదానంలో ఆదివారం రాష్ట్ర 41 వ జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ పోటీలు ముగింపు సమావేశం నిర్వహించారు. జాతీయ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్ల సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు పాల్గొని క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. 2003 నుండి ఇక్కడి వ్యాయామ ఉపాధ్యాయుల చొరవతో క్రీడలు నిర్వహిస్తున్నారన్నారు. మైదాన అభివృద్ధి ప్రదాత మల్ల భద్రయ్య మాట్లాడుతూ ఈ మైదానం ఎందరో ఉత్తమ క్రీడాకారులకు నిలయమన్నారు. మల్ల కామేశ్వరరావు, మల్ల కాంతారావు మాట్లాడుతూ ఇక్కడ వ్యాయామ ఉపాధ్యాయులు చొరవతో ఈ పోటీల్లో నిర్వహణ సాధ్యమైందన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడ్డ నాగరాజు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. లైన్స్ క్లబ్ ప్రతినిధులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు తారక్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు టీ గజేంద్ర రావు, సిహెచ్ పద్మలోచనం, ఎస్ రామారావు, ఎస్వీ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## 'చారిటీ బాక్సు' ద్వారా సాయం




**మెళియాపుట్టి జనవరి 12 (వార్త):** సంక్రాంతి పండగను పురస్కరిం చుకొని 'చారిటీ బాక్సు' వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరు పేదలకు 15 రకాల నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు చారిటీ బాక్సు ప్రతినిధి కిల్లంశెట్టి శ్రీదేవి తెలిపారు. చాపర గ్రామంలో చారిటీ బాక్స్ వారి నేతృత్వంలో బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులను నిరుపేదలకు ఆదివారం అందజేశారు. అలాగూ విశాఖపట్నం సిటీ, యలమంచిలి, పాయకరావుపేట, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, చాపర, పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, బాపట్ల జిల్లాలో మార్టూరు తదితర ప్రాంతాల్లోనే ఈ కార్యక్రమం చేపట్టామని శ్రీదేవి తెలిపారు. చారిటీ బాక్సు ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు నిరుపేదల పక్షానే నిలిచి, రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేయడం జరుగుతుందని, విశాఖపట్నంలోని నిరుపేద విద్యార్థి చదువు బాధ్యతను చారిటీ బాక్సు తీసుకుని అందులో భాగంగా రెండు సంవత్సరాల కాలేజీ ఫీజు 72 వేలు చెల్లించామన్నారు. ప్రకాశం జిల్లాలో ఓ దివ్యాంగుడికి 30 వేలు విలువ చేసే ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ అందజేశా మన్నారు. ఇటీవల రెండు కుటుంబాలకు కుట్టు మిషన్లు ఇచ్చామన్నారు. ఇంకా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు.

# సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



*** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**మందస, జనవరి 12(వార్త):** సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా అన్నారు. మందస మండలంలోని పర్యటించిన ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా శిరీషా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించడమే లక్ష్యమన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ప్రతీపల్లెలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా రహదారులను నిర్మిస్తున్నామని, మరమ్మతులు కూడా చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూస్తున్నామన్నారు. మండలంలోని బాలిగా పంచాయతీ వీరభద్రలో రూ. 8. 10లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. హరిపురంలో గోకులాన్ని ప్రారంభించారు. మందస పట్టణంలోని కొత్తవీధిలో వివేకానందుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా ప్రైవేటు కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, సీనియర్ నాయకులు జీకే నాయుడు, కొర్ల కన్నారావు, దాసరి తాతారావు, మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతిరావు, రాజాన మహేశ్, జనసేన నాయకుడు సంతోష్కుమార్పండా, బీజేపీ నాయకుడు దుదిష్టిపాత్రో, విగ్రహదాత పొందూరు కేశవరావు, ఎంపీడీఓ పైల సూర్యనారాయణ, డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, ఏపీఓ బి.వి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతీ ఒక్కరూ సమాజానికి మేలు చేయాలి

సమాజానికి ప్రతీ ఒక్కరూ మేలు చేయాలని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా పిలుపునిచ్చారు. మందస మండలంలోని సోండిపూడిలో రౌతు పోలమ్మ సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఔగాన ఈశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు, దివ్యాంగులకు దుప్పట్లు, కిరాణా, కాయగూరలు, కృత్రిమ ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఏ శిరీషా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలని కోరారు. దాతలు స్పందనతో కొందరికీ సాయపడడం జరుగుతుందన్నారు. ఔగాన క్రిష్ణ ఈశ్వరరావు సోదరులు రౌతు పోలమ్మ సేవాసంఘం స్థాపించి సమాజహితమైన కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. స్వామి వివేకానందుని జయంతి రోజున పేదలు, దివ్యాంగులకు సాయం చేయడం ప్రశంసనీయమన్నారు. ఈశ్వరరావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, సీనియర్ నాయకుడు జీకే నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, సోషల్ వర్కర్ మల్లారెడ్డి భాస్కరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నగిరి లక్ష్మీనారాయణ, సిద్దాబత్తుల అప్పారావు, కొత్తపల్లి మోహనరావు, గ్రామపెద్దలు చింతాడ లక్ష్మీనారాయణ, అల్లుమల నారాయణరావు, మద్ది సత్యం, మిస్క గణపతి, బుసకల మురళీ, కె.రామారావు, తలగాన సూర్యనారాయణ, ఎం. కళ్యాణ్, తలగాన మహేశ్, ఎలుమల సత్యం, గేదెల హరీష్, సాలిన జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆమదాలవలస, జనవరి 12 (వార్త):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కలివరం గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ నిధులతో పశువుల కోసం నిర్మించిన మినీ గోకులాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నూకరాజు, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

**మెళియాపుట్టి, జనవరి 12 (వార్త):** స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని మెళియాపుట్టి మండలం చాపర గ్రామంలో బిజెపి జిల్లా కార్యదర్శి సలాన రాఘవరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వ గురువుగా ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచంలో మొట్టమొదటి స్థానంలో ఉంచడానికి అడుగులు వేసింది స్వామి వివేకానందుడని తెలిపారు. కార్యక్రమంలో అప్పలరాజు, భోగేష్, పాపారావు, జోగారావు, తదితరులున్నారు.

## వివేకానందుడు యువతకు ఆదర్శనీయులు

**వంగర, జనవరి 12 (వార్త):** స్వామి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శనీయమని వంగర సర్పంచ్ కనగల భారతి, ఎంపీటీసీ సభ్యులు కనగల పద్మ, వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు బెవర ఈశ్వరరావు అన్నారు. ఆదివారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ ఆవరణలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నేతాజీ, రమేష్, హరిబాబు , శంకర్రావు, పద్మా, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పాతపట్నం,జనవరి12(వార్త):** పాతపట్నం గ్రామంఉప్పర వీధికి చెందిన రవ్వ కృష్ణారావు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అదే వీధికి చెందిన ఇద్దరు వ్యక్తులు తనని పదే పదే కించపరుస్తూ మాట్లాడడాన్ని సహించలేక ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు అతడిని పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఎస్ఐ బి.లావణ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి అవసరం

**పలాస జనవరి 12 (వార్త):** క్రీడాకారులకి క్రీడా స్ఫూర్తి అవసరమని మున్సిపల్ మాజీ చైర్మన్, జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా పురుషోత్తపురంలో స్థానిక యువత నిర్వహిస్తున్న బుడ్డ తిరుపతి రావు మెమోరియల్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్, జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండగ మూడు రోజులు యువత చెడుదారులకు పోకుండా ఈ క్రికెట్ క్రీడా మంచి స్ఫూర్తితో కొనసాగిస్తూ గత ఐదేళ్లుగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బుడ్డ కిషోర్, ఐ.శంకర్, లక్ష్మణరావు, రవికుమార్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోంపేటలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

**సోంపేట, జనవరి 12 (వార్త):** సోంపేట క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ బెందాళం అశోక్, మాజీ మంత్రి శివాజీలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంస్థలకు సంబంధించిన ఆట స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా సోంపేట క్రికెట్ క్లబ్ కాపాడుతూ వస్తుందన్నారు. సోంపేటకు క్లబ్ చేస్తున్న సేవలు మరింతగా విస్తృతం కావాలన్నారు. కార్యక్రమంలో సోంపేట మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, ఎస్సిసి క్లబ్ అధ్యక్షుడు శ్రీహర్ష, జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు, చిత్రాడ శేఖర్, పట్టణానికి చెందిన కూటమి నాయకులు , స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి

## యువతరం సేవా సమితి ఉదారత

**సోంపేట, జనవరి 12 (వార్త):** స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండగ సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి లక్ష రూపాయలు విలువైన బియ్యం, కొత్త దుస్తులను పూడికి చెందిన యువతరం సేవా సమితి ప్రతినిధులు ఆదివారం పంపిణీచేశారు. కార్యక్రమంలో వాసు పిట్ట, చట్టి నరేష్ కుమార్, సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహనరావు పాల్గొన్నారు.

# బహుదాలో ఇసుక అక్రమ తరలింపు

*** చోద్యం చూస్తున్న అధికారులు * అధికారుల తీరుపై జనసేన నేత దాసరి రాజు ఆగ్రహం**



**ఇచ్ఛాపురం, జనవరి12 (వార్త):** బాహుదా నది వంతెన ప్రాంతంలో ఆదివారం ఉదయం నుండి సుమారు 10 నుండి 15 ట్రాక్టర్లతో పట్ట పగలే ఇసుక తరలించేస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో జనసేన నాయకులు దాసరి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుదా నదిలో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల వంతెనకు ప్రమాదం ఉందని ఇదివరకే ఎన్నోసార్లు మొత్తుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ అధికారులు పట్టించుకోకపోవడంతో వంతెన కూలిపోవడానికి కారణం అయిందని, ఇప్పుడు ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారటం లేదన్నారు. అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారని దాసరి రాజు అన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**సోంపేట, జనవరి 12 (వార్త):** బారువ ఎస్ఐ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బారువ మెయిన్ రోడ్‌లో నిర్వహించిన ఈ ర్యాలీ అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. యువత ఎక్కువగా స్మార్ట్ ఫోన్ వినియోగిస్తుందని, అపరిచితులు నుంచి వచ్చిన ఫోన్లకు స్పందించవద్దన్నారు. వ్యక్తిగత బ్యాంక్ వివరాలు ఇతరులకు చెప్పొద్దని, కార్డులు ద్వారా జరిగే మోసాలను ఎస్ఐ వివరించారు. మాదకద్రవ్యాలు తీసుకోవడంతో ఆరోగ్యాలు పాడవుతాయని, దీని వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయని, ఈ దోరణకి అడ్డుకట్టు వేసేందుకే పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారువ మేజర్ పంచాయతీ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు

### బ్లాక్ టికెట్లు అమ్ముకునే రోజా..

# చంద్రబాబును విమర్శించడమా?

*** ప్రజల ప్రాణాలు పోతే.. సంక్రాంతి సంబరాలా? * వైసీపీ నేతలపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ధ్వజం**

**శ్రీకాకుళం టౌన్, జనవరి12 (వార్త):** బ్లాక్ టికెట్లు అమ్ముకునే రోజా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత లేదని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దుయ్యబట్టారు. స్థానిక 80 అడుగుల రోడ్డులో ఉన్న జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. తిరుపతిలో శ్రీవారి బ్లాక్ టిక్కెట్లు రోజా అమ్ముకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆమె చంద్రబాబు అసమర్థుడు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మా నాయకుడు సౌమ్యుడు కావడం వల్ల బ్లాకులో టిక్కెట్లు అమ్ముకున్న రోజాపై కేసు పెట్టలేదన్నారు. తిరుపతి తొక్కిసలాట బాధాకరమన్నారు. ఆరుగురు చనిపోతే.. వైసీపీ నేతలు సంక్రాంతి సంబరాలు



చేసుకుంటున్నారన్నారు. ఆసుపత్రిలో బాధితులకు కవర్లు ఇచ్చి చంద్రబాబు నాయుడును జగన్ వచ్చేటపుడు విమర్శించాలని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కడప ప్రజలు జగన్‌ను ఎలా ఆదరిస్తున్నారో తెలియడం లేదన్నారు. గోదావరి బోటు ప్రమాదం, అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి చనిపోయిన వారిని కనీసం జగన్ పలకరించలేదన్నారు. జగన్ గురువింద గింజ టైపు అని, ఆయన చేసిన ఘోరాలను ప్రజలు మరచిపోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గడిచిన ఎనిమిది నెలల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. శ్రీవారి టిక్కెట్లు అమ్ముకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి రోజాపై తక్షణ మే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. జగన్ చేసిన నేరాలు, మోసాలకు ప్రజలను క్షమాపణ చెప్పాలని, లేకుంటే పార్టీ క్లోజ్ చేసుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.



## పలాసలో జనసేనను బలపరచుకోవాలి

**జెండా ఆవిష్కరణలో జనసేన నాయకులు**

**మందస, జనవరి 12(వార్త):** పలాస నియోజకవర్గంలో జనసేన పార్టీను మరింతగా బలపరచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పార్టీ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, గౌరవ అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పండా, జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కరరావు, మండల అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో స్థానిక జనసేన నాయకులు పసుపురెడ్డి ప్రదీప్, తెలుకల సందీప్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చక్కని వాతావరణంలో సమైక్యంగా కలిసికట్టుగా ఇలా జండా ఆవిష్కరణ కార్యక్రమానికి నిర్వహించుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని జనసేన నాయకులు అందరు ముక్తకంఠంతో అన్నారు.ఇదే స్ఫూర్తితో సమైక్యతతో, ఐక్యత భావంతో ఒకే ఒకే జట్టుగా మనం జనసేన పార్టీని పలాస నియోజకవర్గంలో మరింతగా బలపరచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. జనసేన పార్టీ సిద్ధాంతాల్ని, భావజాలాన్ని, విశిష్టతను అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాన్ని, ఆయన సిద్ధాంతాలను భావజాలాన్ని గ్రామ గ్రామాన, వాడవాడకు తీసుకు వెళ్లాల్సిన కర్తవ్యం మన అందరిపై ఉందన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రపంచంలోనే గుర్తింపబడ్డారన్నారు. ఆయన సిద్ధాంతాలతో భావాజాలతో నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయాన్ని సాధించి, గెలిచిన వారు పార్టీ ఈ ప్రపంచంలోనే ఉండరన్నారు. ఈ ఘనవిజయం ఆయన నాయకత్వంలో పనిచేసిన మనందరికీ కూడా చెందుతుందన్నారు. ఇటువంటి ఆనందకరమైన సమయంలో పార్టీని మరింత బలంగా ముందుకి తీసుకువెళ్లాలని, అంతం కాదు ఆరంభం మాత్రమే నన్నారు. మన లక్ష్యం రాజ్యాధికారమని, మన గమ్యం రాజ్యాధికారమని పవన్ కళ్యాణ్ రాజ్యాధికారం లోకి అడుగుపెట్టాలన్న సంగతి ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకుని బాధ్యతగా ముందుకి నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కంచరాన అనిల్ కుమార్, జనసేన నాయకులు పందిరి నీలయ్య, పిన్నింటి వాసు దేవ రావు, దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, అర్జి తులసి రావు, బాలు, స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభ్యున్నతికి కృషి

*** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**




**సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, జనవరి 12 (వార్త):** గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం కోటబొమ్మాళి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పథకం నిధులతో నూతనంగా నాలుగు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. టెక్కలి మండలం రావివలస, కోటబొమ్మాళి మండలం, నిమ్మాడ, తిలారు గ్రామ పంచాయతీలకు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేశామని అన్నారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు సౌకర్యాలు కల్పించనున్నామని అన్నారు. అలగే ముఖ్య మంత్రి సహాయ నిధి రూ.36,98,774 లక్షలు చెక్కులను 15 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదప్రజలకు వరం లాంటిదన్నారు. పేద ప్రజల వైద్యం కోసం అందిస్తున్న నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్య మంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని అన్నారు. రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల కామేశ్వరరావు, బోయిన రమేష్, బగాది శేషు, తర్రా రామకృష్ణ, తదితరులు పాల్లొన్నారు.

## వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం

**పొందూరు, జనవరి 12(వార్త):** స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం అని తోలాపి సర్పంచ్ ప్రతినిధి, జిల్లా ఉద్యోగులు పెన్షనర్లు విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ అన్నారు. పొందూరు మండలం తోలాపి గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పప్పల రాధాకృష్ణ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు.యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్ర దాయాలను దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో వార్డు మెంబర్ కోటి పాత్రుని నారాయణరావు, పప్పల కృష్ణారావు, జనసేన మండల ఉపాధ్యక్షులు పొన్నాడ బాలకృష్ణ, పొన్నాడ రాంబాబు, దుంపల యశోద రావు, దుంపల నారాయణరావు, ఉపాధ్యక్షులు యువత పాల్గొన్నారు.





## భక్తులందరికీ ఆదిత్యుని దర్శనం

(మొదటిపేజి తరువాయి)

రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇతర అధికారులతో కలిసి ఆదివారం సమీక్షించారు. ఆలయ పరిసరాలను సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి దాదాపు 2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. దీనికి అనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సైతం సులభతర దర్శనం లభించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గతంలో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు, పారిశుధ్య నిర్వహణ, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు... ఆయా శాఖలు, విభాగాల వారీగా రథ సప్తమికి సమాయత్తం అవుతున్నామని తెలిపారు. డోనర్ పాస్ ఉన్న వారికి ఈనెల 20 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామని వెల్లడించారు. పాస్ లు కలిగి ఉన్న వారంతా దీనిని గమనించి, సహకరించాలని కోరారు. అలాగే ఏటా తరహాలో శ్రీకాకుళం నగరానికి చెందిన భక్తులు సాయంత్రం సమయంలో దర్శనాలకు వచ్చేలా అవగాహన కల్పిస్తామన్నామని వివరించారు. తద్వారా ఒకే సమయంలో వచ్చే రద్దీని నియంత్రించి, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

### విద్యార్థులకు వరం..

## ఎర్రన్న విద్యాసంకల్పం

*** ఎమ్మెల్యే గౌతు శిరీష * పలాస శాఖా గ్రంథాలయంలో బుక్స్ ర్యాక్ ప్రారంభం**

**పలాస జనవరి 12 (వార్త):** ఎంతో ప్రతిభ కలిగి ఉన్నా, ఆర్థిక స్థోమత లేకపోవడంతో జిల్లాకు చెందిన యువత పోటీ పరీక్షల్లో రాణించలేక పోతున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అభిప్రాయం వ్యక్తం చేశారు. అటువంటి వారికి ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమం వరం వంటిదని వెల్లడించారు. ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా పలాస – కాశీబుగ్గ శాఖా గ్రంథాలయానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అందజేసిన యూపీఎస్సీ, గ్రూప్స్, డీఎస్సీ, బ్యాంకింగ్, ఎస్ఐ, గ్రూప్ – డీ, పోలీసు కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షల బుక్స్ ర్యాక్ ను ఆమె ఆదివారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బురిడి కుమార రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో... ముందుగా గ్రంథాలయం ఆవరణలో మొక్క నాటడంతో పాటు స్వామి వివేకానంద, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న, దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... జిల్లాకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. పలాస కు చెందిన యువతను ఎంతో ప్రోత్సాహించేలా అన్ని రకాల పోటీ పరీక్షల మెటీరియల్ అందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. వీటిని అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రంథాలయ సంస్థ తరపున గౌరవంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు పీరుకట్ల విఠల రావు, ఎంపీడీఓ వసంతకుమార్, ఈఓపీఆర్డీ వైకుంఠరావు, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, పైల చక్రధరరావు జిల్లా గ్రంథాలయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ జీవీవీఎస్ శంకరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళ్ల రాజు, గ్రంథాలయ సంస్థ అధికారి వై. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546